## భూపాలపల్లి జిల్లాలో మోస్తారు వర్షపాతం

భూపాలపల్లి రూరల్, మే 1 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం ఉదయం 8గంటల వరకు 6.8మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణశాఖ అధికారులు తెలిపారు. జిల్లా పరిధిలోని మహదేవ్‌పూర్ మండలంలో 16.2మి.మీ, మహాముత్తారంలో 5 మి.మీ, కాటారంలో 5.2 మి.మీ, మల్హర్‌రావులో 12.4 మి.మీ, రేగొండలో 2 మి.మీ, గణపురంలో 21.8 మి.మీ, భూపాలపల్లి మండలాల్లో 12.2మి.మీ వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు.


భూపాలపల్లి మండలంలోని వజినపల్లిలో కూలిన ఇంటి పైకప్పు


కాటారం : శంకరాంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షపు నీటిని పారబోస్తున్న రైతు


ములుగు నుంచి పత్తిపల్లి దేవగిరిపట్నం వైపు వెళ్లే బీటీ రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న చెట్టు

# గాలివాన బీభత్సం..

- నేలవాలిన వరి, అరటి, మామిడి
- కూలిన ఇళ్లు..లేచిపోయిన పైకప్పులు
- విరిగి పడిన విద్యుత్ స్తంభాలు, కూలిన చెట్లు

గణపురం, మే 1 : మండలంలో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో గాలివాన బీభత్సం సృష్టించింది. గాలివాన బీభత్సానికి అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయి. పలుచోట్ల భారీ వృక్షాలు విరిగి రోడ్లపై పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతిని నేలమట్టం కావడంతో అన్నదాత పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసింది. విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అంధకారంలో ఉండిపోయారు. గురువారం కూడా పునరుద్ధరణ కాకపోవడంతో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుర్రకాయలగూడెం సమీపంలో రత్నం బాబుకు చెందిన ఏడు ఎకరాల మామిడి తోట గాలివానకు పూర్తిగా కాయలు నేలరాలడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని లక్ష్మీగణపతి రైస్ మిల్లులో షెడ్, ప్రహరీ కూలడంతో సుమారు రూ.25 లక్షల నష్టం వాటిల్లిందని మిల్ యజమానులు పొట్లూరి సురేశ్, కోరె రమేశ్ తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

### విద్యుత్ శాఖకు భారీగా నష్టం

గణపురం మండలంలో బుధవారం సాయంత్రం కురిసిన గాలివాన బీభత్సానికి విద్యుత్ శాఖకు భారీగా నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనా ప్రకారం వంద విద్యుత్ స్తంభాలు విరిగిపడినట్లు అంచనా. అయితే యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని, గురువారం సాయంత్రానికి లేదా శుక్రవారం వరకు అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని, అప్పటి వరకు ప్రజలు సహకరించాల్సిందిగా ఏఈ వెంకటరమణ కోరారు.

### నేలరాలిన మామిడి

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన సింగర వేణి వీరయ్య అనే రైతుకు చెందిన ఎకరం మామిడి తోట, నాలుగున్నర ఎకరాల వరి పూర్తిగా నేల మట్టమైంది. తనకు రూ.2.20లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు.

### అకాల వర్షం..అన్నదాతలు ఆగం

మహదేవపూర్(కాళేశ్వరం) : మండల కేంద్రంతోపాటు మండలంలో గురువారం గంట పాటు ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో మండలంలో పలుచోట్ల పంట పొలాలు నేలకొరిగాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. దీంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు.

### ప్రకృతి కన్నెర్ర..

కృష్ణకాలనీ : బుధవారం రాత్రి వీచిన గాలివాన బీభత్సానికి జిల్లా కేంద్రంలోని మైసమ్మ గుడి వద్ద ఉన్న పల్లె రుచులు హోటల్ పూర్తిగా ధ్వంసమైంది. పైకప్పు పూర్తిగా ధ్వంసం కాగా, హోటల్ లోని సామగ్రి పూర్తిగా దెబ్బతిన్నది. నిర్వాహకులకు స్వల్ప గాయాలయ్యాయి. సుమారు రూ.2లక్షల ఆస్థి నష్టం వాటిల్లిందనీ, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు. అలాగే, రేకుల ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. నేరేడుపల్లి కారోబార్ తాళ్లపల్లి శ్రీధర్‌కు వజినపల్లిలో గల ఇంటి పైకప్పు పూర్తిగా గాలికి కింద పడిపోయింది. శ్రీధర్ భార్య తేజస్విని చేతికి గాయాలయ్యాయి. రూ.70వేల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు శ్రీధర్ భార్య తేజస్విని తెలిపారు.

### వర్షార్పణం..

కాటారం : బుధవారం, గురువారం తెల్లవారుజామున కాటారం మండలంలో కురిసిన అకాల వర్షంతో పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్ల కుప్పలు వర్షార్పణం అయ్యాయి. తడిసిన వరి ధాన్యం చూసి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోళ్లలో ఆలస్యమవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని శంకరాంపల్లికి చెందిన అంగజాల శ్రీనివాస్ ఆరోపించారు.

### అరటి తోటలు ధ్వంసం

రేగొండ : మండలంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిక అందజేశారు. బుధవారం రాత్రి గాలిదుమారంతో కురిసిన వర్షానికి మండలంలోని భాగిర్థిపేట, రామన్నగూడెం, తిరుమలగిరి, నిజాంపల్లె, గోరికొత్తపల్లి, గాంధీనగర్ గ్రామాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కొడవటంచ, దమ్మన్నపేట, చెన్నాపురం, రూపిరెడ్డిపల్లె, వెంకటేశ్వర్లుపల్లె గ్రామాల్లో మామిడికాయలు నేలరాలాయి. విద్యుత్‌కు 18గంటల పాటు అంతరాయం ఏర్పడిం ది. దెబ్బతిన్న పంటలను గురువారం ఉద్యానవనశాఖ అధికారి సునీల్ పరిశీలించారు.

### కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

ములుగు, మే 1(నమస్తేతెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షం నష్టాన్ని మిగిల్చింది. గాలి భీభత్సం సృష్టించగా కాలనీలోని చెట్లు, ఎన్‌హెచ్ వెంట ఉన్న విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతోపాటు ఇండ్ల రేకులు లేచిపోయాయి. జంగాలపల్లి క్రాస్ వద్ద ఎన్‌హెచ్‌కు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయింది. ములుగులోని పలు కాలనీలో చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడిపోయాయి. గడిగడ్డ, సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. దీంతో బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తోపుకుంట వైపు ఉన్న జక్కుల ఐలయ్య ఇంటి పై కప్పు రేకులు లేచిపోయాయి. ములుగు, జీవంతరావుపల్లి, జంగాలపల్లితోపాటు పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. బుధవారం సాయంత్రం నుండి గురువారం మధ్యాహ్నం వరకు ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట తాడ్వాయి మండలాల్లో కురిసిన వర్షం కారణంగా రైతులకు లక్షల్లో నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు అయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో కల్లాల్లోనే తడిసి ముద్దయ్యాయి.

### గాలివాన బీభత్సం

వెంకటాపూర్ : మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి గురువారం ఉదయం కురిసిన గాలివానతో రైతన్నలు ఆగమాగమయ్యారు. చేతికొచ్చిన పంటపొలాలు నెలకొరిగి వడ్లు రాలిపోయాయి. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం రాశులు తడిసిపోయాయి. రోడ్లవెంట చెట్లు కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలివానతో పలుచోట్ల ఇండ్లపైన రేకులు కొట్టుకుపోయాయి. విద్యుత్ తీగలపై చెట్లు కూలడంతో బుధవారం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

### అకాల వర్షం.. అపార నష్టం

గోవిందరావుపేట : మండలంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతుల ధాన్యం రాసులు తడిసిపోయాయి. గురువారం ఉదయం కూడా మళ్లీ వర్షం కురవడంతో ధాన్యాన్ని ఆరబెట్టుకోలేక రైతులు ఇబ్బంది పడాల్సి వచ్చింది.


గోవిందరావుపేట : దుప్పిల్లగూడెంలో వర్షంతో తడిసిన ధాన్యం


గణపురం : ధ్వంసమైన ఇల్లు


వెంకటాపూర్ : గాలివానకు నేలకొరిగిన వరిపంట


విద్యార్థులతో మంత్రి సీతక్క

## ఎంత చదివినా విద్యకు ముగింపు లేదు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

ములుగురూరల్, మే 1 : ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని, మంత్రి హోదాలో ఉన్నప్పటికీవిద్యను అభ్యస్తున్నానని, మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి జ్ఞానాన్ని పంచాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన అభినంద సభ ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్‌తో కలిసి హాజరయ్యారు. కేక్ కట్ చేసి విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆత్మవిశ్వాసం అవసరమని, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ 97.63 శాతం జిల్లాలో ఉత్తీర్ణత సాధించడం హర్షనీయమని తెలిపారు. కాగా, అర్హులైన జర్నలిస్టులకు ఇందరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు గురువారం పలువురు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ పాణిని, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

గోవిందరావుపేట : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మండంలోని రాఘవపట్నం గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లను కలెక్టర్ దివాకర, డీఎఫ్‌వో రాహుల్‌కిషన్‌జాదవ్‌లతో కలిసి పరిశీలించారు. రెండో విడత లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. మండలకేంద్రంలో మేడే వేడుకలను నిర్వహించగా మంత్రి హాజరై కార్మిక జెండాను ఆవిష్కరించారు. మొద్దులగూడెంలో కొమ్మాలమ్మ గుడి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బాలాజీ నగర్‌కు చెందిన దివ్యాంగురాలు భూక్యా శిల్ప, ఎల్బీనగర్‌కు చెందిన లక్ష్మయ్యలకు మంత్రి బ్యాటరీ సైకిళ్లు అందజేశారు.

## గ్రామాల్లో పోలీసు గ్రామ సభలు

ఏటూరునాగారం, మే 1 : ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. మండలంలోని రామన్నగూడెంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే ఎస్సై తాజుద్దీన్ ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. పోలీసులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట చేతికొచ్చినా.. కానరాని కొనుగోలు కేంద్రాలు

తాడ్వాయి, మే 1 : మండలంలోని బయ్యక్కపేటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ధాన్యం అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. చేతికొచ్చిన పంటను కోసి 20 రోజులుగా కల్లాల్లో ఆరబోశామని, ఆలస్యమైతే అకాల వర్షాలకు తడిసి నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. పీఏసీఎస్ అధికారులు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చేసేది లేక ఆర్థిక భారమైనా పక్కనున్న నార్లాపురం కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లి కొంతమంది రైతులు విక్రయిస్తున్నారు. వెంటనే గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత

వాజేడు, మే 1 : మండలానికి చెందిన పలువురు ఇటీవల తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి మొబైల్స్ ట్రేస్ చేసి బాధితులు ఈశ్వరి, రాజబాబు, శ్రీనివాస్, కోటేశ్‌లకు పోగొట్టుకున్న ఫోన్లు అందజేశారు.

## తెలుగు భాషకు ప్రాముఖ్యత కల్పించాలి

వాజేడు, మే 1 : ప్రభుత్వ ఉన్నత విద్యలో తెలుగు భాష ప్రాముఖ్యతను పెంచాలని తెలంగాణ రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో తెలుగు భాష పరిరక్షణ కమిటీ కన్వీనర్ డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అందే సత్యం, గోవర్ధన్, సునీల్, నగేశ్, గిన్నె రాజు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యదర్శికి బహిరంగ లేఖ

మంగపేట, మే 1 : కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వంట గ్యాస్ ఏజెన్సీ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సొసైటీ కార్యదర్శికి గురువారం సాయంత్రం పలువురు సొసైటీ సభ్యులు ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. లేఖలో గ్యాస్ ఏజెన్సీలో పలు అవకతవకలు జరిగాయని ప్రస్తావించారు. గతంలో సొసైటీ కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి సొసైటీకి తాను చెల్లించాల్సిన బాకీ కింద పొలం హామీగా రాసి ఇచ్చాడని, కానీ ఆ పొలం వివరాలు, సొసైటీ లావాదేవీలు తెలపడం లేదని, కొన్నేళ్లుగా ఆడిట్ జరుపడం లేదని లేఖలో పేర్కొన్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వహణ సరిగా లేదని, 2024 నవంబర్‌లో గ్యాస్ ఏజెన్సీ అగ్రిమెంట్ కాలపరిమితి ముగియగా మళ్లీ రెన్యూవల్ చేయాల్సి ఉండగా, ఈ ప్రక్రియలో హెచ్‌ఆర్ విభాగం డీజీఎం సంతకం ఫోర్జరీ కూడా జరిగిందన్నారు. ఈ క్రమంలో డీజీఎం ఫిర్యాదు మేరకు మంగపేట స్టేషన్‌లో కేసు కూడా నమోదైందని లేఖలో పేర్కొన్నారు. వెంటనే సొసైటీ సభ్యులందరినీ పిలిచి జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి సొసైటీ, గ్యాస్ ఏజెన్సీ ఖాతాలను ఆడిట్ చేయించి పూర్తి వివరాలు తెలుపాలని సొసైటీ కార్యదర్శిని లేఖ ద్వారా ఈ సందర్భంగా సభ్యులు డిమాండ్ చేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

## ముగిసిన అంతర్‌రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్

పలిమెల, మే 1 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన అంతర్‌రాష్ట్ర సరిహద్దు ప్రజా భరోసా వాలీబాల్ క్రీడలు పలిమెల మండల కేంద్రంలో గురువారం ముగిశాయి. ఈ క్రీడాపోటీల్లో ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, మహారాష్ట్ర, గడ్చిరోలి, క్రీడాకారులతోపాటు ములుగు, భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు పాల్గొనగా ములుగు జిల్లా పస్రా మండలం రంగాపూర్ జట్టు విజేతగా నిలిచింది. మహదేవపూర్ మండలం అంబటిపల్లి జట్టు విజేతగా రన్నరప్‌గా నిలువగా, మూడో స్థానంలో భూపాలపల్లి జట్టు నిలిచింది. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా గుమ్మలకొండ జట్టు కన్సోలేషన్ బహుమతి గెలుపొందింది. విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలతోపాటు నగదు బహుమతిని ఎస్పీ కిరణ్ ఖరే అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల సక్సెస్‌కు కృషి చేసిన పోలీసు అధికారులకు అభినందించారు. అంతకుముందు పలిమెల మండలంలోని వివిధ గ్రామాల యువతకు ఎస్పీ వాలీబాల్ కిట్లు అందించారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, ఎస్సైలు రమేశ్, మహేంద్ర కుమార్, తమాషా రెడ్డి, వాలీబాల్ మ్యాచ్ రేఫరీలు వెంకటేశ్వర్లు, హనుమంతు, శేఖర్, నవీన్ పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా వీరభద్రయ్య

భూపాలపల్లి రూరల్, మే 1 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా వీరభద్రయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. డీపీవోగా పనిచేస్తున్న నారాయణరావు ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో డివిజనల్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న వీరభద్రయ్యకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం వీరభద్రయ్య కలెక్టర్ రాహుల్‌శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## దెబ్బతిన్న పంటలు, ఇళ్ల వివరాలు అందజేయాలి

**అధికారులతో కలెక్టర్ రాహుల్‌శర్మ టెలీకాన్ఫరెన్స్**

భూపాలపల్లి రూరల్, మే 1 : అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లకు సంబంధించిన పూర్తి నివేదికలు సిద్ధం చేసి తక్షణమే అందజేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అకాల వర్షాలు, దెబ్బతిన్న ఇండ్లు, పంటలు వాతావరణ శాఖ యాప్ ద్వారా రైతులకు తక్షణ సమాచారం అందచేయడం తదితర అంశాలపై రెవెన్యూ, డీఆర్డీవో, పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడవకుండా అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్, గన్నీ బ్యాగులు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పంట నష్టం వివరాలను వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు, ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కోసం నివేదికలు అందజేయాలని అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, డీఆర్డీవో నరేశ్, పౌర సరఫరాలశాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి వీరూ నాయక్, ఆర్డీవో రవి, అన్ని మండలాల తహసీల్దార్లు, పాక్స్ సీఈవోలు పాల్గొన్నారు.

### విద్యుత్‌శాఖ అధికారులను అభినందించిన కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు దెబ్బతిని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇంటి పై కప్పులు ఎగిరిపోయాయి. మామిడి, మునగ చెట్లు విరిగాయి. కొనుగోలు కేంద్రాలకు తరలించిన వరిధాన్యం తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితులు వేడుకుంటున్నారు. రాత్రి వేళలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టిన విద్యుత్‌శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ రాహుల్‌శర్మ అభినందించారు.


ధన్వాడలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

కాటారం, మే 1 : ఎన్నికల హామీ మేరకు ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంథని నియోజక వర్గంలోని ఐదు మండలాలకు మొదటి విడతగా 1733 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. గురువారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో లబ్ధిదారులైన బొడిగే భాగ్య, చేకుర్తి పావని, ఆత్కూరి దుర్గ, తాటి పల్లవిలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూమిపూజ చేశారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పీడీ లోకిలాల్, డీఆర్‌డీవో నరేశ్, డీపీవో వీరభద్రయ్య, గృహ నిర్మాణశాఖ ఏఈ రాయలింగు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహదేవపూర్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మహిళలకు జీవనోపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉషా కంపెనీ ఆధ్వర్యంలో మహిళలు కుట్టు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఆర్‌డీవో నరేశ్, డీపీవో వీరభ్రదయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం రవీందర్, మాజీ ఎంపీపీ బన్సోడ రాణిబాయి, మాజీ సర్పంచ్ కోట రాజబాపు, మహిళలు పాల్గొన్నారు.

## తాలు పేరట కోతలు విధిస్తే మిల్లులు సీజే

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రేగొండ, మే 1 : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తాలు పేరిట రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కోతలు విధిస్తే మిల్లులు సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణరావు హెచ్చరించారు. రేగొండ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో రేగొండ మండలంలోని తిరుమలగిరి, రం గయ్యపల్లె, భాగిర్థిపేట, గూడెపల్లె, మడుత్తపల్లి, పోనగల్లు, రేపాకపల్లె, రేపాక, కనిపర్తి, రాయపల్లె, రూపిరెడ్డిపల్లె, గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపురం, చిన్నకోడెపాక, రాజక్కపల్లె, గోరికొత్తపల్లి, సుల్తాన్‌పూర్, తిరుమలగిరి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడు తూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అ మ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మిల్లు యజమానులు వరిధాన్యం దిగుమతులు చేసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మిల్లులను సీజ్ చే యాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించా రు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతి న్న పంటలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జిల్లా అ దనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, రాంప్రసాద్, తహసీల్దార్ స్వేత, వీరభ ద్రం, సివిల్ సప్లయి డీఎం మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, ఇప్పకాయల నర్సయ్య, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్‌రావు పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు చెక్కులు అందజేత

మొగుళ్లపల్లి, మే 1 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 26మంది లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో సుబాష్‌చంద్రబోస్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ రఫీ, టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు, బండి సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

వెంకటాపురం(నూగూరు)/వాజేడు, మే 1 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు అన్నారు. గురువారం వారు మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో తెలంగాణ భూ భాగంలోని కర్రెగుట్టల్లో హెలిక్యాప్టర్‌తో బాంబుల వర్షం కురిపించడం ద్వారా ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజన గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారని అన్నారు. ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఏజెన్సీలోని ఆదివాసీల హక్కులు కాపాడాలని అన్నారు.

## అమరుల త్యాగ ఫలమే మేడే

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా వేడుకలు
- జెండాలు ఆవిష్కరించిన కార్మికులు, ప్రజాసంఘాలు

నమస్తే తెలంగాణ, మే 1 : చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తం స్ఫూర్తిగా జరుపుకుంటున్న మేడే సందర్భంగా హక్కులు సాధించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలను గురువారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. సీపీఎం, సీపీఐ, ఏఐటీయూసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించి కార్మికుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను వివరించారు. భూపాలపల్లిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేశ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భూపాలపల్లి బ్రాంచ్ వైస్‌ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శిలు గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, జీ శ్రీనివాస్, ఎం విజేందర్, ఆసిఫ్ పాషా, కాంట్రాక్ట్ కార్మికుల ఇన్‌చార్జి నూకల చంద్రమౌళి, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు క్యాతరాజు సతీశ్, కొరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, శ్రీకాంత్, కార్మికులు, ఏఐటీయూసీ, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మే డే పురస్కరించుకొని భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గణపురం మండలంలోని కేటీపీపీలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ సీఐటీయూ ఆధ్వర్యంలో, ఓసీత్రీలో ప్రైవేట్ కార్మికులు నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ అధ్యక్షులు మాచర్ల కనకయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య పాల్గొని జెండా ఎగురవేశారు. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఆర్గనైసింగ్ సెక్రటరీ దేవరకొండ మధు, నాయకులు సురేశ్, మల్లారెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట మండలంలోని బిల్ట్ ఫ్యాక్టరీ మెయిన్ గేటు ముందు నిర్వహించిన మేడే వేడుకల్లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాధావత్ రాజు పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ, ప్రభుత్వ దవాఖానలో చేపట్టిన వేడుకలకు మంత్రి సీతక్క హాజరై జెండాలు ఆవిష్కరించారు.


ములుగులో జీపీ కార్మికులతో మంత్రి సీతక్క


టీబీజీకేఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న బడితల సమ్మయ్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**
★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.
NTW-6585

**పాస్‌పోర్ట్ పోయినది**
★నేను, బసికె విజయ్‌కుమార్ S/o బసికె రత్నం నా యొక్క పాస్‌పోర్ట్ 2025 ఏప్రిల్ 20న లేబర్ కాలనీ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వెళుతుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. నాపాస్‌పోర్ట్ నెం. J5092952 గల పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. 9849776722 లలో సంప్రదించగలరని ప్రార్థన.
NTW-000

**పాస్‌పోర్ట్ పోయినది**
★నేను, మాదారపు రవికుమార్ S/o రామచంద్రయ్య R/o ఇ.నెం. 2-9-137/9/1, వికాస్‌నగర్, హన్మకొండ. పాస్‌పోర్ట్ నెం. F9896715 గల పాస్‌పోర్టు ఇళ్లు షిఫ్టింగ్ చేస్తుండగా కుడా కాలనీ ఏరియాలో పోయినది. నా పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. 8008976649 కు సంప్రదించగలరు.
NTW-000

**PLOT FOR SALE**
★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

**CHANGE OF NAME**
I, ITIGI MANIK PRASAD R/o. H.No. 2-6-847, LIG 32/12, AP Housing Board Colony, Nakkalagutta, Hanamkonda, Hanumakonda Dist - 506001 T.G. Changed my name from ITIGI MANIKYA PRASAD to ITIGI MANIK PRASAD for all purposes.

**CHANGE OF NAME**
I, VAINALA KAVITHA R/o. H.No. 3-107, Shyampet Village, Shyampet Mandal, Hanumakonda Dist - 506319 T.G. Changed my name from KOTHAPELLY ARUNA to VAINALA KAVITHA for all purposes.

**CHANGE OF NAME**
I, SHAMALA RAMESH @ SAMALA RAMESH S/o Veeraiah, R/o. H.No. 4-17, Kothaguda Village and Mandal, Mahabubabad Dist - 506391 T.G. Changed my name from SHAMALA @ SAMALA RAMESH to SHAMALA RAMESH @ SAMALA RAMESH for all purposes.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565